కాంగ్రెస్ ఓట్ల కోసం అబద్ధపు ప్రచారం

మాట్లాడుతున్నఎం పీఅభ్యర్థి డీకే అరుణ

మూసాపేట, భూత్పూర్, ఊట్కూర్, ఏప్రిల్ 30 : ప్రజలను మరోసారి మోసంచేసి ఓట్లను రాబట్టెందుకు కాంగ్రెస్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఆరోపించారు. మూసాపేట, భూత్పూర్, ఊట్కూర్ మండలాల్లో నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా పొల్కంపల్లి, సంకలమద్దిలకు చెందిన వారికి కుండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అమెతో పాటు ప్రశాంత్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు పాల్గొని ప్రసంగించారు.

బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి


మాట్లాడుతూన్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 30 : దేవుళ్లపేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీకి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గూరకొండ, పెద్దగోప్లాపూర్, మినుగోనిపల్లి, గుడిబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో బీజేపీ పార్టీకి రోజురోజు ఆదరణ తగ్గుతుండటంతో మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చేందుకు దేవుళ్లపేరుతో రాజకీయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి, మండలాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతగా విధులను నిర్వహించాలి

దేవరకద్ర, ఏప్రిల్ 30 : ఎన్నికల తమ విధులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా స్పెషల్ కలెక్టర్ ముకుందరెడ్డి అన్నారు. మంగళవారం వివిధశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికలో విధులు నిర్వహించిన అధికారులకు డబ్బులు చెల్లించలేదని ఏఆర్‌వోతో వాగ్వివాదం చేశారు. మాట్లాడుతూ కలెక్టర్‌తో చర్చించి బకాయిలు వచ్చేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజాపూర్, ఏప్రిల్ 30 : మండల కేంద్రానికి చెందిన వనపర్తి గోపాల్(65) జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా జడ్చర్ల నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టింది. చికిత్స కోసం మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారాలు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డి

మక్తల్‌టౌన్, ఏప్రిల్ 30 : అమలుకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించి పాలనను గాలికొదిలేసిందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తన నివాసంలో మక్తల్ మున్సిపాలిటీలోని మైనార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిని మరో వందేళ్లు వెనక్కి తీసుకెళ్లేలా కాంగ్రెస్ పాలన సాగుతున్నదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సీఎం రేవంత్‌రెడ్డి దూషణలతో కాలం వెళ్లదీస్తున్నారనన్నారు. సమావేశంలో ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్లప్ప పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కోస్గి, ఏప్రిల్ 30 : కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి పోటీచేసిన వెంకట్రాములు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. ఈయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రామకృష్ణ, వైస్ ఎంపీపీ సాయిలు, జెడ్పీటీసీ మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

మన్నెను మరోసారి ఆదరించాలి

ధన్వాడ, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేస్తున్న మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించి, మరింత అభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. మంగళవారం మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

దేవరకద్రరూరల్ (కౌకుంట్ల) ఏప్రిల్ 30 : ఎంపీ ఎన్నికల్లో కౌకుంట్ల మండలం పుట్టపల్లిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పల్లె రవికుమార్‌తో కలిసి మండల, గ్రామనాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

రాజాపూర్, ఏప్రిల్ 30 : పేదల సంక్షేమానికి పాటుపడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, నందిగామ, సింగగూడ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ నర్సింహులు, వెంకటేశ్, ఎంపీటీసీ శేఖర్‌గౌడ్, రమేశ్‌నాయక్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కండేటి వెంకట్రాములు

అభ్యర్థుల ఖర్చుల వివరాలు పరిశీలన

- రిటర్నింగ్ అధికారి రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 30 : లోకసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను పరిశీలిస్తున్నట్లు మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అభ్యర్థుల వివరాలను మే ఒకటి, 5న, 9న మూడు విడతలుగా తనిఖీలు చేపడుతారన్నారు. ఎన్నికల్లో పోటీచేసిన అభ్యరులు లేదా వారి తరఫున ఏజెంట్లు బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్, బ్యాంక్ స్టేట్మెంట్లు ఎన్నికల వ్యయ చెల్లింపుల ఓచర్లను సంబంధిత ఏబీసీ వ్యయ రిజిస్టర్లలో నమోదు చేసి ఆ తేదీలో హాజరుకావాలన్నారు. లేదంటే ప్రజా ప్రాతినిధి చట్టం 1951 ప్రకారం చర్యలు చేపడతామని వెల్లడించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, దేవరకద్ర రూరల్, ఏప్రిల్ 30 : నాలుగు రోజుల పాటు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 43 డిగ్రీల ఎండలు దాటాయి. కావున నియోజకవర్గ ప్రజలు ఎలాంటి పనులున్నా ఉదయం, సాయంత్రం సమయంలో పూర్తి చేసుకోవాలన్నారు. పల్లమర్రికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రంగారెడ్డి తల్లి లక్ష్మీదేవమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆల గ్రామానికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజలకు ఉత్తమ సేవలందించాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఏప్రిల్ 30 : ఉద్యోగులు విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన చాంబర్‌లో పదవీరమణ పొందిన ఎస్సై రెహమాన్, ఏఎస్సై వి.వేణు, కానిస్టేబుల్ నాగేశ్‌నాథ్, నారాయణరెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, ఏవో రుక్మిణిభాయ్ ఉన్నారు.

పదిలో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలలు

- అభినందించిన మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్, విద్యాశాఖాధికారులు

మహబూబ్‌నగర్‌లో విద్యార్థులనుఅభి నందిస్తున్నకలె క్టర్‌ర వినాయక్

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 30 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రతిభ కనబరచి వందశాతం ఉత్తీర్ణతను సాధించారు. పదో తరగతి ఫలితాల్లో నారాయణపేట జిల్లాకు 93.13 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 15వ స్థానం, ఉమ్మడి జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిందని పేట డీఈవో అబ్దుల్‌ఘని తెలిపారు. జిల్లాలో మొత్తం 7,655 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 7,129 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది డీఈవోకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో డీఈవోతోపాటు ఏసీజీ రమేశ్‌శెట్టిను సన్మానించారు. మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో పీటర్, భానుశంకర్‌కు 10 జీపీఏ సాధించారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ(దామరగిద్ద)లో శివారెడ్డి, శ్రీకాంత్‌లు 10 జీపీఏ పొందారు. ప్రభుత్వ బేసిక్ ప్రాక్టిసింగ్ ఉన్నత పాఠశాల వైష్ణవి 10 జీపీఏ సాధించింది.

బాలికలదే పైచేయి..

భూత్పూర్,ఏప్రిల్ 30 : మండల వ్యాప్తంగా 477మందికి 372 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో నాగయ్య తెలిపారు.

మరికల్‌లో..

మరికల్, ఏప్రిల్ 30 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి రాకేశ్ 10 జీపీఏ సాధించాడు. పాఠశాలలో తెలుగు మీడియంలో 36మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంగ్లిష్ మీడియంలో 113 మందికి 110 ఉత్తీర్ణత పొందారు. కేజీబీవీలో 36మందికి 36మంది, గురుకులలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. కన్మనూర్‌లో 57మందికి 56, పెద్దచింతకుంటలో 17 మందికి 15 ఉత్తీర్ణత సాధించారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఏప్రిల్ 30 : మండలంలోని కొండపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో 77మంది విద్యార్థులకు గానూ 77మంది ఉత్తీర్ణత సాధించారు. బబ్లూ, తరుణ్, శ్రీనివాస్ 10 జీపీఏ సాధించారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఏప్రిల్ 30 : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించారని ఎంఈవో జయశ్రీ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మాధవి 9.5 జీపీఏ సాధించింది.

కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ..

ఊట్కూర్, ఏప్రిల్ 30 : మండలంలోని పులిమామిడి కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మి తెలిపారు. అపూర్వ, అరుణ, కురుమమ్మ 9.8 జీపీఏ సాధించారు. వర్షిత, లక్ష్మి, శిరీష 9.7 జీపీఏ సాధించారు.

మక్తల్ మండలంలో..

మక్తల్ టౌన్, ఏప్రిల్ 30 : మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 76 మందికి వందశాతం ఉత్తీర్ణత సాధించారు. జి.అనురాధ, ఎం.నవ్య 10జీపీఏ, ఓం కుమార్ 10జీపీఏ, కె.మల్లికార్జున్ 9.8 జీపీఏ, నాగేశ్వరి 9.3, అంజలి 9.8, హారిక 9.5 జీపీఏ పొందారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, ఏప్రిల్ 30 : కృష్ణ కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో పాఠశాలల్లో రేణుక 9.8, పావని 9.7, సోని, రాధిక, మహేశ్వరి 9.2 జీపీఏ సాధించారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, ఏప్రిల్ 30 : మండలంలోని కేజీబీ వీ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 74 మందికి 60, రంగారెడ్డిగూడలో 38మందికి 31, తిర్మలాపూర్‌లో 54మందికి 46మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో వెంకటయ్య తెలిపారు. తిర్మలాపూర్‌లో సుస్మిత 9.3 జీపీఏ సాధించినట్లు హెచ్ఎం సుధాకర్ తెలిపారు.

జడ్చర్లలో..

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 30 : మండలంలో మొత్తం 14 ప్రభుత్వ జెడ్పీహైస్కూల్స్‌తోపాటు మైనార్టీ గురుకులాలు, ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. జెడ్పీ హైస్కూల్స్‌లో 850మందికి 750మంది ఉత్తీర్ణత సాధించారు. గొల్లపల్లి జెడ్పీహైస్కూల్‌లో 18 మందికి 18, బాదేపల్లి ఉర్దూమీడియం జెడ్పీ హైస్కూల్‌లో 23 మందికి 23, కేజీబీవీలో 31కి 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఏప్రిల్ 30 : మండలంలోని కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చాటారు. కె.మనీష 9.5 జీపీఏ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి రవళి, మహేశ్‌కు 9.2 జీపీఏ వచ్చినట్లు ఎంఈవో మంజూలదేవి తెలిపారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

పాలమూరు, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా 89.45శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. విద్యార్థులను మంగళవారం కలెక్టర్ రవినాయక్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో 12,673 మంది విద్యార్థులకు 11,338 మంది ఉత్తీర్ణతతో మొత్తం 84 పాఠశాలలు వందశాతం ఫలితాలను సాధించాయని డీఈవో తెలిపారు. 182 మంది విద్యార్థులు 10జీపీఏను సాధించారన్నారు.

నవాబ్‌పేటలో

నవాబ్‌పేట, ఏప్రిల్ 30 : మండలంలో పదో తరగతి ఫలితాల్లో 94శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నవాబ్‌పేట ఉన్నత పాఠశాలకు చెందిన రాణి, శ్రీవల్లి, యమున 9.5 జీపీఏ పొందారు.

దామరగిద్దలో

దామరగిద్ద, ఏప్రిల్ 30 : దామరగిద్ద జిల్లా పరిషత్ పాఠశాలలో 119 మంది పరీక్షలు ఉత్తీర్ణులయ్యారు. డి.నవిత 9.8, ఎస్.అనిత 9.8 జీపీఏ సాధించారని ఉపాధ్యాయుడు శంభులింగం తెలిపారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, ఏప్రిల్ 30 : ఉమ్మడి మండలంలో పదో తరగతి ఫలితాల్లో వెన్నాచేడ్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. పల్లవి 10జీపీఏ సాధించింది. మాడల్ స్కూల్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

STANLEY MODEL SCHOOL
(Recognised by Govt. of Telangana) Way of Knowledge
NURSERY TO X CLASS E/M | RAJENDRANAGAR, MAHABUBNAGAR
10 SSC-2024 ఫలితాలలో STANLEY విద్యార్థుల విజయ ఢంకా
9.8 Atul Kumar 2425101688; 9.5 K. Nithin 2425102905; 9.5 K. Rithish Kumar 2425101784; 9.3 Ruhi Naaz 2425102767; 9.2 Indira Priya Darshini 2425102359; 9.2 J. Rajeshwari 2425102441; 9.0 Bolgam Damini 2425103031; 9.0 J. Srivani 2425102099
9.0 Moin khan 2425102321; 9.0 Sameena 2425102195; 8.8 C. Lasya 2425103213; 8.7 C. Varalaxmi 2425102863; 8.7 K Arnav Chary 2425102071; 8.5 A. Jyothi 2425103131; 8.5 M. Bhagya Raj 2425102673; 8.5 V. Sravan 2425102559
8.3 Gangadhar 2425103149; 8.2 Umera Begum 2425102615; 8.2 Manideep 2425102283; 8.0 Ghouse 2425101760; 7.7 A Navadeepak 2425102941; 7.7 D Ram Charan Teja 2425101971; 7.0 Vishnuvardhan 2425101899; 6.7 S. Shravya 2425101826
Cell: 7799697155, 9912788788 Admissions are in progress ENROLL NOW

ప్రతిభా పాటవాలకు లిటిల్ స్కాలర్స్ పర్మినెంట్ చిరునామా
2023-24 విద్యార్థుల విజయభేరి
GPA 10to9 9.0to8.0 8.0to7.0 7.0to6.0 total
No. of Students 36 35 18 03 92
100% Results
ADMISSIONS ARE OPEN
బలజం సత్యనారాయణ ఫౌండర్
10 ADDAKULA RUPASRI; 10 GANDE HAASINI; 10 GANJI SOWMYA; 10 KAMMARI AMRUTHA; 10 KAVALI JESHWANTH; 10 SUNKIREDDY MEDHASWINI
9.8 HAFSA JAMEEL; 9.8 MOHAMMED FURQAN ALI; 9.8 PEBBETI INDHUJA; 9.8 RIMA BANU; 9.7 KANUGANTI SHRUTHI; 9.7 KATTEKALLA SAI YASHVANTH GOUD; 9.7 MEDISETTY SAHASRA; 9.7 P KETAN; 9.5 AYESHA HANIAH KHATOON; 9.5 CHINTHALA SAI DEEPIKA
9.5 KASHIF ZAID; 9.5 MADIHA; 9.5 SYED ZEESHAN HASHMI; 9.3 GONELA NEHA CHANDRIKA; 9.3 HAFSA MOIN; 9.3 NANDELLI SAI PRIYA; 9.3 SAFA SIDDIQUA; 9.3 THANDUR SHARANKESH GOUD; 9.3 ZAARA SAFI; 9.2 ABHINAV DATTA KHAMITKAR
9.2 GADDAM DINESH CHANDRA; 9.2 HAJIRAH ZAFIRA UNNISA; 9.2 HIBA FATIMA; 9.2 KARANGI RAGHAVENDER; 9.2 MD ARSHAD KHAN; 9.2 PABBARAJU SAKETH; 9.2 REDDY REDDY AKSHARA REDDY; 9.0 FARIHA SAMREEN; 9.0 GONOOR ABHIRAM; 9.0 MOHAMMAD KALEEM UDDIN UMAIR
ఇంతటి ఘనీ విజయాన్ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు మరియు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి మా కృతజ్ఞతలు
LITTLE SCHOLARS SCHOOL
Nursery to X Class (English Medium)
METTUGADDA, MAHABUBNAGAR Cell : 9640785188
J.Arundhati Roy Correspondent

సత్తాచాటిన అక్షర కాన్సెప్ట్ విద్యార్థులు

విద్యార్థులనుఅభి నందిస్తున్న డీఈవోర వీందర్‌త దితరులు

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 30 : పదోతరగతి ఫలితాల్లో జడ్చర్లకు చెందిన అక్షర కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభచాటారు. తరుణం, కె.నవ్యశ్రీ, సంజన, శృతి 10 జీపీఏ సాధించారు. అలాగే ఎ.దీక్షిత్, బి.సాహితీ, జి.దీక్షిత, ఎ.రమ్య 9.8 జీపీఏ సాధించారు. సత్తాచాటిన విద్యార్థులను జిల్లా విద్యాధికారి రవీందర్ అభినందించారు. అదేవిధంగా ఎంఈవో మంజులాదేవి, ట్రస్మా సభ్యులు లక్ష్మణ్, అయూబ్, క్రాంతికుమార్‌తో పాటు పాఠశాల కరస్పాండెంట్ రేణుక, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పదో తరగతిలో పాఠశాలకు చెందిన బాలికలే సత్తాచాటి టాపర్లుగా నిలవటంపై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

స్టాన్లీమాడల్ విద్యార్థుల విజయకేతనం

విద్యార్థులనుఅభి నందిస్తున్న పాఠశాల యాజమాన్యం

పాలమూరు, ఏప్రిల్ 30 : 2023-2024 పదో తరగతి ఫలితాల్లో స్థానిక స్టాన్లీ మాడల్ స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. అతుల్‌కుమార్ 10 జీపీఏ సాధించగా, 9మందికి 9జీపీఏకు పైగా సాధించారు. అదేవిధంగా 10మంది విద్యార్థులు 8జీపీఏకు పైగా సాధించారు. పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించడంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం, డైరెక్టర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, పరశురాం, విజేత, హెచ్ఎం కవితవినోద్‌కుమార్‌గౌడ్ అభినందనలు తెలిపారు.

బీజేపీకి సిద్ధాంతాలు లేవు

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 30 : దేశంలో సిద్ధాంతాలు లేని పార్టీ బీజేపీయేనని కాంగ్రెస్ నాయకుడు మిథున్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 30 : ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీలు మోహన్‌రెడ్డి, పూల రవీందర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సీవీఆర్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

మానసిక ప్రశాంతతకు ధ్యానం అవసరం

పాలమూరు, ఏప్రిల్ 30 : మానసిక ప్రశాంతతకు ధ్యానం ఎంతో అవసరమని పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ అన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయంలోని అకాడమిక్ బ్లాక్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ధ్యాన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.

బైక్‌పై వెళ్తూ వ్యక్తి మృతి

ఊట్కూర్, ఏప్రిల్ 30 : మక్తల్ పట్టణం ఎల్లమ్మ కుంటలో నివాసముంటున్న దాసరి ఆనంద్(28) మంగళవారం ఊట్కూర్‌లో బంధువుల వద్దకు వచ్చాడు. తిరుగు ప్రయాణంలో బైక్‌పై లిఫ్ట్ అడిగి వెళ్తుండగా, కొల్లూరు స్టేజీ వద్ద ఆనంద్‌కు నోటి నుంచి నురుగులు రావడంతో అపస్మారక స్థితికి చేరుకొని మృతిచెందాడు. మృతుడి జేబులో ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. యువకుడి మృతిపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

రాజాపూర్, ఏప్రిల్ 30 : ఆర్థిక ఇబ్బందులను తళలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలానగర్ మండలంలోని మన్నెగూడ తండాలో చోటుచేసుకున్నది. ఎస్సై రవి కథనం ప్రకారం.. తండాకు చెందిన శివమ్మ(36) భర్త హాతీరాం తాగుడుకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో శివమ్మ ఒక్కతే కుటుంబ పోషణ భారమై జీవితంపై విరక్తి చెంది సోమవారం పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన గ్రామస్తులు చికిత్స కోసం 108 వాహనంలో మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందింది. మంగళవారం కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

స్ట్రాంగ్ రూం పరిశీలన

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాకు నియమించబడిన పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. అనంతరం వారు కలెక్టర్ కార్యాలయంలోని మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సోషల్ మీడియా ద్వారా వచ్చిన ప్రకటనలో గుర్తింపు, పెయిడ్ న్యూస్ స్కానింగ్, రాజకీయ ప్రకటనలకు అనుమతి రిజిస్టర్లు, సోషల్ మీడియా పోస్టింగ్‌లను పరిశీలించారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల తదితరులున్నారు.

సర్టిఫికెట్ల అందజేత

పాలమూరు, ఏప్రిల్ 30 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం వాణిజ్య విభాగశాస్త్రం ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ ప్లానింగ్ సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అందజేశారు. అనంతరం ప్లేస్‌మెంట్‌సెల్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ ల్యాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌కు 50 మంది విద్యార్థులు హాజరయ్యారు. అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, AYESHA BEGUM, W/o: MOHAMMED ABDUL SALEEM, R/o: 7-5-200/6, Near S.C Hostel, Laxmi Nagar Colony, Mahabub Nagar - 509001, Changed My Name as AYSHA BEGUM NT-MBNR
★ I, MOHAMMED MUZHAR GHOURI, S/o: MOHD KHAJA GHOURI, Passport No: A 5763983, R/o: 3-2-17/2, Veerannapet, Mahabub Nagar -509001, Changed My Name as MD.MAZHAR GHOURI NT-MBNR
★ I, MOHD SHAKIL AHMED, S/o: ABDUL RAHMAN, R/o: 4-4-18/2, Dhoolpet, Narayanpet - 509210, Changed My Name as SHAKEEL AHMED. NT-MBNR

డాక్యుమెంట్ పోయినది
సి. బాలమణి భర్త సి. శేఖర్ గౌడ్, వృత్తి: గృహిణి, వయస్సు 45 సం॥లు, ఇం.నెం. 6-110/34, హ్యాపి హోమ్స్ దగ్గర, శేషాద్రి నగర్, మహబూబ్‌నగర్ జిల్లా, నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నంబర్ 365/1987, సర్వే నెం.90/అ, ప్లాటు నెం.05, 200 గజాల గల లింక్ డాక్యుమెంట్ తేది: 16-04-2024 నాడు మా ఇంటి నుండి హన్వాడ గ్రామానికి ఆటోలో వస్తుండగా పోయినది. ఎవరికైన దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
CELL: 98488 70010

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16